## మధిరలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం



మధిర అక్టోబర్ 30 వాయిస్ టుడే ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు అభ్యర్థిస్తున్న మల్లు నందిని విక్రమార్క ఈరోజు మధిర మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 డివిజన్లో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభాపక్ష నేత గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క గారు గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ మల్లు భట్టి విక్రమార్క గారికి తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తెలంగాణాలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేసీయార్ నియంత పాలనకు చరమగీతంపాడే రోజు త్వరలోనే ఉందని అన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు ముఖ్యమైన గ్యారెంటీ పథకాలు**

1) పెరిగిన ధరలతో విసిగిపోతున్న ఆడబిడ్డలకు తోడుగా ఉండేందుకు "మహాలక్ష్మి పథకం"

2) భంగపడ్డ రైతులకు భరోసా కల్పించడానికి "రైతు భరోసా పథకం:"

3) విద్యుత్ ధరలతో సతమతవుతూ.. చీకటి అలుముకున్న పేద ప్రజల ఇంట్లో వెలుగులు నింపేందుకు "గృహ జ్యోతి పథకం"

4) నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించి వారి కుటుంబాలకు రక్షణ కల్పించడానికి "ఇందిరమ్మ ఇళ్లు పథకం"

5) నిస్సహాయయులైన నిరుద్యోగుల జీవితాలను నిలపెట్టడానికి "యువ వికాసం

6) సమస్యలతో సతమతమవుతున్న వారిని ఆదరించేందుకు "చేయూత పథకం" ఇలాంటి మరెన్నో అద్భుతమైన పథకాలు పేద ప్రజలకు ఉపయోగపడేవి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతుందని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీవీ రెడ్డి, పారుపల్లి విజయ్ కుమార్ మధిర పట్టణ, మండల వివిధ హోదాలలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మొదలగువారు పాల్గొన్నారు.

## పోలీస్ ఫ్లాగ్ డే...

**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగలను స్మరిస్తూ..**

## పాఠశాలల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం



జగిత్యాల జిల్లా బ్యూరో (అక్టోబర్ 30)వాయిస్ టుడే :ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్ధ్యేశించి జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర రావు మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విధ్యార్ధిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యం తో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ప్రభుత్వ మరియు సుమారు 200 మంది విద్యార్థులు హాజరయ్యారనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివరించిన విషయాలు అయినా ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానం ద్వారా ప్రజలకు దగ్గర అవుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం డే/నైట్ బీట్స్, పెట్రోలింగ్ వ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తాయి.పోలీసు శాఖ నేరస్తులను సులువుగా గుర్తించడం కోసం అభివృద్ధి చేసిన ఫేస్ రికగ్నిషన్ సిస్టం, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి నూతన సాంకేతికతల గురించి వివరించారు.నేరాలు జరగకుండా నివారించడంలో,జరిగిన నేరాన్ని త్వరగా చేదించడం లో సి సి కెమెరాలు ఏవిధంగా ఉపయోగపడతాయి.మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటయిన షీ టీమ్ లు, భరోసా సెంటర్ ఏవిధంగా పని చేస్తాయి.పోలీస్ శాఖ ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, ఏ సందర్భాలలో ఉపయోగపడతాయి అని వివరించడం జరిగింది.బాంబ్ స్క్వాడ్స్ ఏవిదంగా బాంబులను నివృత్తి చేస్తుంది.సైబర్ నేరాలగురించి ఏవిధంగా అప్రమత్తంగా వుండాలి, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచేయాలకు దూరంగా ఉండాలని, ఏదైనా సైబర్ క్రైమ్ కు గురి అయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి మీ యొక్క ఫిర్యాదు నమోదు చేయాలని వివరించడం జరిగింది.పై విషయాలకు సంబంధించి అర్మోరర్లు, బాంబ్ స్క్వాడ్ టీం, ఐ టీ కోర్ , భరోసా సిబ్బంది, షిటీమ్, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిబ్బంది విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివరించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ లు ప్రభాకర రావు, భీం రావ్, ఆర్.ఐ లు జానిమియా, వేణు, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజు, షీ టీం ఎస్. ఐ వెంకటేశ్వర్లు, కృష్ణ, మనీష్ ,మారుతి విద్యార్థులు,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# పోలింగ్‌లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ నితీష్ వ్యాస్




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే 30)

ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బంది ఏర్పాట్లు చేయాలనే కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితేష్ వ్యాస్ తెలిపారు. సోమవారం ఢిల్లీ నుండి పోలింగ్ సన్నద్ధతపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణకు అన్ని అర్ ఓ కార్యాలయాల్లో ఏర్పాట్లు చేయాలని చెప్పారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు సమయపాలన పాటించాలని చెప్పారు. ప్రతి నామినేషన్ ఆన్ లైన్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు.

ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. అందుబాటులో ఉన్న గుర్తులను మాత్రమే కేటాయించాలని అన్నారు.

నామినేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత అవసరమైన బ్యాలెట్ పేపర్ల తయారీ, బ్యాలెట్ యూనిట్లు, పోస్టల్ బ్యాలెట్స్ సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని , అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాల భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే సెక్టార్ అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతుల కల్పన పై శ్రద్ధ వహించాలని అన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు సిబ్బంది, మీడియా ప్రతినిధుల, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తు.చ. తప్పక అమలు చేయాలని, సి విజల్ యాప్ వినియోగంపై ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు.

ఎన్నికల మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు.

ఎన్నికల సమయంలో నగదు, మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన నియంత్రణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. తనిఖీలలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే సీజర్స్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల కంటే అధికంగా నగదు పట్టుకుంటే ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల విధులు నిష్పక్షిపాతంగా నిబంధనల మేరకు నిర్వహించాలని, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరగాలని అన్నారు.

నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల, ఎస్పి వినీత్, ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్, ఎఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ రాంబాబు, సీజర్స్ కమిటీ అధికారులు మధుసూదన్ రాజు, ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కార్యక్రమం

**జి యం ఐ టి జి రాంకుమార్**



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే 30)

జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన నెల (అక్టోబర్) సంధర్భముగా సింగరేణి కార్పొరేట్ లోని వివిధ డిపార్ట్మెంట్ల నందు పని చేసే అధికారులకు మరియు ఉద్యోగులకు కేసిఓఏ క్లబ్ నందు సాయంత్రం 4.30 గంటలకు సైబర్ సెక్యూరిటీ అంశం పై కార్పొరేట్( ఐటి) మరియు హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ల సంయుక్త ముగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమములో జిఎం(ఐటి) జి. రామ్ కుమార్ రావు మరియు డిజిఎం(ఐటి) ఎం.శ్రీనివాస రావు గార్లు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తముగా ప్రస్తుత కాలములో అందరూ తమ వృత్తులలో, ఆర్థిక లావాదేవీల కోసం మొబైల్ మరియు కంప్యూటర్ల ద్వారా ఇంటర్నెట్ ను ఉపయోగిస్తున్నారు. ఈ క్రమం లో కొంత మంది సైబర్ మోసం ద్వారా మన యొక్క గోప్యమైన వివరాలను సంపాదించి చాలా మందిని మోసం చేస్తున్నారు. మన కోల్ ఇండస్ట్రి నందు ఇలాంటి ఈ యొక్క సైబర్ మోసాలను అరికట్టడం కోసం మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి వచ్చిన ఆదేశాల మేరకు ఈ ఏడాది అక్టోబర్ నెలను జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన నెల గా పరిగణించే కార్యక్రమం భాగం లో ఈ రోజు సింగరేణి ఉద్యోగులకు సైబర్ సెక్యూరిటీ అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమములో సైబర్ సెక్యూరిటీ పై అవగాహన పెంచుకొని మన సంస్థ మరియు ఉద్యోగుల వివరాలను మరియు రోజువారీ మనం చేసే ఆర్థిక లావాదేవీలు మరియు ఇతర ముఖ్యమైన సమాచారాన్ని కాపాడుకోవాలని తద్వారా సింగరేణి సంస్థకు మరియు వ్యక్తిగతముగా ఎలాంటి నష్టం జరుగకుండా జాగ్రత్త పడొచ్చు అని తెలిపారు.

అనంతరం డిజిఎం(ఐటి) ఎం.శ్రీనివాస రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉద్యోగులకు సైబర్ సెక్యూరిటీ నందు గల వివిధ విషయాల గురించి అధికారులకు మరియు ఉద్యోగులకు క్లుప్తముగా వివరించారు.

ఈ కార్యక్రమములో జిఎం(ఐటి) జి. రామ్ కుమార్ రావు, జిఎం (సెక్యూరిటీ) బి.ఆర్.దీక్షితులు, జిఎ (ఈ ఎం) టెక్నికల్ ఎవాల్యుఏషన్ జి.శ్రీరామ చంద్ర మూర్తి, ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం (ఐటి) ఎం.శ్రీనివాస రావు, డిజిఎం (హెచ్ఆర్డి) ఎస్.రఘు కుమార్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, బి.హర ప్రసాద్ మరియు ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

## సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్



వరంగల్ క్రైం బ్యూరో, అక్టోబర్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులను సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఆదేశించారు.

సోమవారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారు లతో కలిసి పాల్గొనగా, జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య , తూర్పు నియోజక వర్గం రిటరింగ్ అదికారి గా మునిసిపల్ కమైషనర్ రిజ్వాన్ బాషా, వర్ధన్నపేట రిటర్నింగ్ అదికారి గా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకాడే నర్సంపేట్ నియోజక వర్గం రిటర్నింగ్ అదికారి గా నర్సంపేట్ ఆర్డీవో కృష్ణవేణి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు.

ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని, అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని అన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సి-విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు.

మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను వరుస క్రమం ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

**అధికారులతో కలెక్టర్ సమీక్ష..**

వీడియో కాన్ఫరెన్స్ ఆనంతరం జిల్లాలో నియమించిన వివిధ ఎన్నికల ఎంసిసి, వివిటి, విఎస్టి, ఎస్ఎస్టి., ఎఫ్ఎస్టి., టీమ్ లతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య సమీక్షించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ నామినేషన్లు నవంబర్ 3 నుండి ప్రారంభం కానున్నందున, ముందస్తుగా ఎన్నికల సిబ్బందికి నిర్వహణలో బాగంగా మూడు నియోజక వర్గాల మొత్తం సిబ్బంది 2036 కాగా 106-వర్ధన్నపేట తూర్పు నియోజకవర్గంలో లాల్ బహదూర్ కాలేజీ లో,103- నర్సంపేట లోని బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టక్నాలజీలో, 107- వర్ధన్నపేట నియోజక వర్గంలో వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో ట్రైనింగ్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్నట్లు వారు అన్నారు.

నామినేషన్ల స్వీకరణ డిజిటల్ గడియారం ఏర్పాటు చేయాలని, నామినేషన్లు దాఖలు చేయడానికి అభ్యర్థి తో సహా 5 గురు సభ్యులు మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయం లోనికి అనుమతి కలదని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం.సి.సి. నోడల్ అధికారి పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ బాలకృష, ఎన్నికల ఖర్చుల నోడల్ అధికారి పుష్పలత, జిల్లా కొ-ఆపరేటివ్ అధికారి సంజీవ రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్ కుమార్, ఎన్నికల సూపరిండెంట్ విశ్వ నారాయణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.